ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXIV/37/2023

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 10.05.2023 (బుధవారం) నుండి 14.05.2023 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 34 నుండి 39 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 28 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు 24 గంటలలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి తరువాత నాలుగు రోజులలో వాతావరణం పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 37 నుండి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 29 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## హెచ్చరిక:

రాబోవు 24 గంటలలో రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీమ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నగర్ కర్నూల్, యదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్ మరియు వనపర్తి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## రాబోయే వర్ష సూచనకు రైతులు పాటించ వలసిన సూచనలు

- రాష్ట్రంలో అక్కడక్కడ వివిధ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- వర్షాలు కురిసే సూచనలున్నందున అధిక వర్షపు నీరు బయటికి పోవడానికి కూరగాయ పంటలు పండించే పొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలి.
- వర్షాలు కురిసే సూచనలున్నందున కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.

## వడగళ్ళ వాన పడిన ప్రాంతపు రైతులు పాటించ వలసిన యాజమాన్య పద్ధతులు

- రైతులు తడిచిన వరి ధాన్యాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించి ఆరబెట్టుకోవాలి.

- పడిపోయిన వరి పొలాల్లో నీరు తీసి వేయాలి మరియు వరి పనల నుండి గింజలు మొలకెత్తకుండా 5% (లీటరు నీటికి 50 గ్రా.) ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలి. ఒకవేళ పిచికారి వీలుకానిచో దొడ్డు ఉప్పును 25-50 కోలోలు వరి పనలపై పడేలా వెదజల్లాలి.
- పడిపోయిన మొక్కజొన్న పచ్చి కంకి దశలో ఉనట్లయితే కంకులను కోసి పచ్చి కంకులుగా మార్కెట్లో అమ్ముకోవాలి.
- కోత దశలో ఉన్న మొక్కజొన్న కంకులు మొక్కపైనే ఉంచి కంకి చుట్టూ ఉన్న రేకులను తెరిచి ఉంచి కంకికి ఎండ తగిలేటట్లు చేసినట్లయిన బూజు రాకుండా ఉంటుంది.
- మామిడి తోటలో పడిపోయిన కాయలను సేకరించి మంచిగా ఉన్న కాయలను మార్కెట్ కు తరలించాలి. పగిలి పోయిన కాయలను అలాగే తోటలో వదిలేసినట్లయితే తెగుళ్ళు ఆశించే అవకాశం ఉన్నది కాబట్టి ఆ కాయలను కూడా తోటలో నుండి తీసివేయాలి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

### పశుగ్రాస పంటలు

- నీటి వసతి గల ప్రాంతాలలో పచ్చిమేత కొరకు పశుగ్రాస పంటలుగా జొన్న మరియు మొక్కజొన్న పంటలను వేసుకోవచ్చును.
- తక్కువ నీటి వసతి గల ప్రాంతాలలో పశుగ్రాస పంటలుగా సజ్జ మరియు బొబ్బర్ల పంటలను వేసుకోవచ్చును.

### వంగ

- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్.

### టమాట

- టమాటలో కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు 1.5 మి.లీ. నోవల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**బెండ**

- బెండలో కాయ తొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు 0.5 గ్రా. ఇమమేక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కాకర**

- కాకరలో బూజు తెగులు గమనించడమైనది. నివారణకు, 2.5 గ్రా. మాంకోజేట్ లేదా 2 గ్రా, మెటలాక్సిల్ లేదా 2 గ్రా. కార్బండజిమ్ + మాంకోజేట్ మిశ్రమ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**జామ**

- జామలో పిండినల్లి గమనించడమైనది. నివారణకు, 1 గ్రా. ఎసిఫేట్ 75 యస్.పై లేదా 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ + 5 మి.లీ. వేపనూనె లేదా 2 మి.లీ. మాలాథియాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం,
వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231